# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 24 మార్చి, 2026 | పేజీలు : 08


## భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిద్దాం: సిపిఐ



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిద్దామని సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేష్ అన్నారు. భగత్‌సింగ్ 95వ వర్థంతి సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం సీపీఐ పార్టి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సభ్యులు వడ్లకొండ సుధాకర్ అధ్యక్షతన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో అతి చిన్న వయసులో దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులు భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల స్ఫూర్తితో అన్యాయాలు, అవినీతి, అక్రమాలు, దోపిడీపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా, మండల నాయకులు రాములు, నాయకులు, నూర్పిస, బుచ్చయ్య, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లాలోని పశుపోషకులు గాలికుంటు వ్యాధి నివారణపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ ప్రచార రథాన్ని, కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాలికుంటు వ్యాధి ఒక అంటు వ్యాధి కాగా, ఇది పికార్నో వైరస్ వల్ల సోకుతుందని తెలిపారు. ఈ వ్యాధి మన రాష్ట్రంలో ప్రధానంగా ఓ, ఏ, ASIA1 రకాల వల్ల వ్యాపిస్తుందని, ఈ వ్యాధి సోకిన పశువుల్లో మరణాల శాతం తక్కువగానే ఉన్నప్పటికీ, పాలు దిగుబడి తగ్గడం, పునరుత్పత్తి సామర్థం తగ్గడం వంటి సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. ముఖ్యంగా సంకర జాతి పశువుల్లో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వ్యాధి లక్షణాలుగా పశువులకు అధిక జ్వరం (104 F 106 F), నోరు మరియు కాళ్ల గిట్టల మధ్య బొబ్బలు, నోటి నుంచి చొంగ కారడం, పాలు తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. పశువులు మేత, నీరు తీసుకోక నీరసించి మరణించే ప్రమాదం ఉందన్నారు. ఈ వ్యాధి నివారణకు పశువుల పాకలను శుభ్రంగా ఉంచడం, 4 నెలల వయస్సు దాటిన దూడలు, పెద్ద పశువులకు ఏడాదికి రెండుసార్లు (ప్రతి 6 నెలలకు ఒకసారి) టీకాలు వేయించడం అత్యంత ముఖ్యమని సూచించారు. వ్యాధి సోకిన పశువులను వెంటనే వేరుచేసి, పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రపరచి, నోటి పుండ్లకు బోరోగ్లిసరిన్ ఉపయోగించాలని తెలిపారు. వెంటనే సమీప పశువైద్యుడిని సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. ఈ సంవత్సరంలో కూడా ఉచిత టీకాల కార్యక్రమం కింద పశువైద్య బృందాలు ప్రతి గ్రామాన్ని సందర్శించి, 3 నెలల వయస్సు దాటిన గేదె, ఆవు జాతి పశువులకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు. రైతులు తప్పనిసరిగా తమ పశువులకు టీకాలు వేయించి, గుర్తింపు కోసం చెవిపోగు వేయించుకొని, వివరాలను భారత్ పశు దాన్ యాప్ లో నమోదు చేయాలని కోరారు. జిల్లాలో గాలికుంటు వ్యాధి నిర్మూలనకు ప్రతి పశుపోషకుడు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా పశు సంవర్ధక శాఖ డిడి డా కుమారస్వామి, ఏడీ డా గోపాలకృష్ణ, పశు వైద్యులు పాల్గొన్నారు.

## యాసంగి సిజన్ ధాన్యం కొనుగోలుకు
# సన్నాహాలు చేయాలి: కలెక్టర్




**ప్రజాపక్షం/మెదక్:** జిల్లాలో రబీ సీజన్ యాసంగి ధాన్యం కొనుగోలుకు సన్నాహాలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ, పౌర సరఫరా, అటవీ, శ్రీ శిశు సంక్షేమ శాఖలు అధికారులందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సన్నాహాలు చేయాలని అధికారులు ఆదేశించారు. ఏప్రిల్ 15 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని సూచించారు. యాసంగి (రబీ) లో 4,45,466 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని స్వీకరించడానికి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ సంవత్సరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాకు 31.7 లక్షల మొక్కలు నాటాలని నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పటిష్ట కార్యచరణ తో సిద్దంగా ఉండాలన్నారు. జూలై మొదటి వారంలో ప్రారంభించే ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నర్సరీలలో ఎక్కడెక్కడ మొక్కలు లభ్యమవుతాయి ఏ ఏ మొక్కలు నాటాల్సి ఉంటుంది అలాగే 2027 టార్గెట్, 2028 లక్ష్యాలను నిర్దేశించుకుని వాటికి అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. బాల్యవివాహాలు నిషేధించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. తక్కువ బరువు, ఎత్తు కలిగిన చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు.
తక్కువ బరువు, ఎత్తు ఉన్న పిల్లల్ని గుర్తించి పరిత వెతిన సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

### కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**ప్రజాపక్షం/హనుమకొండ:** ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను అందించగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు 127 అర్జీలను కలెక్టర్, అదనపు కలెక్టర్లకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను సంబంధిత శాఖల వారీగా త్వరగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన దరఖాస్తుల సమాచారాన్ని సంబంధిత అర్జీదారులకు ఆయా శాఖల అధికారులు తెలియజేయాలన్నారు. ఇటీవల జరిగిన దిశా కమిటీ సమావేశంలో వివిధ మండలాల్లో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణాల కోసం స్థలాల కేటాయింపు అంశం గురించి చర్చించడం జరిగిందని,కాజీపేట, హనుమకొండ, ధర్మసాగర్, వేలేరు, హసన్ పర్తి మండలాల తహసిల్దార్లు ఆరోగ్య ఉప కేంద్రాల కోసం స్థలాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సత్యపాల్ రెడ్డి, రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, డి ఆర్ డి ఓ మేన శ్రీను, జడ్పీ సీఈవో శేషాద్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# లోకిని రాజు సేవలు అభినందనీయం

### స్వర్ణ నంది అవార్డు పొందడం ఎరుకల జాతికి గర్వకారణం



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** పూలే,అంబేద్కర్ ఆలో చనలను పుణికి పుచ్చుకొని రాజ్యాంగ పరంగా రావలసిన హక్కుల కోసం ఆదివాసి ఎరుకల పక్షాన నిలబడి నిరంతరం పోరాడుతున్న లోకిని రాజు సేవలు అభినందనీయమని ఆదివాసి ఎరుకల సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు కేతిరి భిక్షపతి అన్నారు. సోమవారం వెంకటాపూర్ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. లోకిని రాజు సామాజిక సేవలను గుర్తించి ఆది వారం ఖమ్మం వేదికగా మొగిలి , ఎన్ ఎస్ ఎంటర్టై న్మెంట్ అసోసియేషన్ చేతుల మీదుగా స్వర్ణ నంది ఉగాది పురస్కార అవార్డు తీసుకోవడం ఎరుకల జాతికి గర్వకారణం అని పేర్కొన్నారు. గత 25 సంవత్సరాల నుండి, ఆదివాసి తెగల కోసం ఆదివా సీలకు, ఆదివాసి ఎరుకల తెగకు ఏ సమస్య వచ్చిన పరిష్కారం అయ్యేంతవరకు అండగా నిలబడే గొప్ప వ్యక్తి గా రాజుకు పేరుందన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా రాజు చేస్తున్న సేవలను గుర్తింపు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు ముమ్ముందు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి ఎరుకల ఆత్మ గౌరవాన్ని దశదిశల చాటాలని ఆకాంక్షించారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ భాస్కర్,జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు ఉన్నారు.

# సిఎఐ కమిటీలో కోఆప్టెడ్ సభ్యులుగా రాజు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** చార్టర్డ్ అక్కొంటెంట్స్ ఆఫ్ ఇండియా కమిటీలో కోఆప్టెడ్ సభ్యుడిగా వరం గల్ కు చెందిన ప్రముఖ చార్టెడ్ అక్కొంటెంట్ రాజు కొయ్యల ఎంపికయ్యారు. ఈ నియామకం జాతీయ స్థాయిలో వృత్తి నైపుణ్యం, నిబద్ధత, సేవా భావానికి ప్రతీకగా భావించబడుతుంది.ఈ సంద ర్భంగా రాజు కొయ్యల మాట్లాడుతూ ఈ బాధ్యత తనకు ఎంతో గౌరవాన్ని, బాధ్యతను పెంచిందని, ఈ అవకాశాన్ని కల్పించిన ఐసీఏఐ అధ్యక్షులు, సీఏ ప్రసన్న కుమార్ డి కె, అలాగే తన పేరును సూచించిన సీఏ ముప్పాల శ్రీధర్ కు హృదయపూ ర్వక కృతజ్ఞతలు తెలియజేశారు..ఐసీఏఐలో సభ్యుల ప్రాక్టీసింగ్ చార్టర్డ్ అకౌంటెంట్స్‌కు సంబం ధించి విధానాలు, మార్గదర్శకాలు రూపొందించబ డతాయని, ఈ కమిటీలో సభ్యుడిగా నియామక మైన సీఏ రాజు కొయ్యల ను పలువురు అభినందిం చారు.

# బిఆర్ఎస్ మండల కన్వీనర్‌గా శేఖర్

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**మండలంలోని మాణిక్యపురం గ్రామానికి చెందిన, చౌదరిపల్లి శేఖర్ బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య ఆయనను నియమించారు. అనంతరం శేఖర్ మాట్లాడుతూ, నాపై నమ్మకంతో, ఈ పదవి బాధ్య తలు చేపట్టినందుకుగాను, రాజయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. నేను మండలంలోని పార్టీ నాయకులతో మమేకమై పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, మండల వివిధ శాఖల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రంప్‌కు లొంగిపోయిన మోడీ ప్రభుత్వం

### అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం
### న్యూడెమోక్రసీ నేత రాచర్ల బాలరాజు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి అమరులైన కామ్రేడ్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ ల 95వ సంస్మరణ కార్యక్రమం గవిచర్ల క్రాస్ జంక్షన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి న్యూ డెమోక్రసీ ప్రజా సంఘాల నాయకులు హాజర య్యారు. ముందుగా కామ్రేడ్ భగత్‌సింగ్ తదితరులను స్మరిస్తూ వారికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి చార్ల బాలరాజు మాట్లాడుతూ రవి అస్తమిం చని బ్రిటిష్ సామ్రాజ్యవాదులపై భారత్ యువ కిశో రాలు కామ్రేడ్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవులు దేశ స్వాతంత్ర్యం కోసం పార్లమెంట్‌పై బాంబులు వేసి ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారని వీరిని 1931 సంవత్సరంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఉరితీసారని అన్నారు. 75 సంవత్సరాల క్రితం జరిగిన అధికార మార్పిడిలో నాటి బ్రిటిష్ వాడికంటే నేడు దేశంలో అనేక సామ్రాజ్యవాద దేశాలు తిష్ట వేశాయని ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్యవాదులు దేశంలోని సంపద ప్రజల శ్రమను దోచుకుంటున్నాయని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమానికి పివైఎల్ జిల్లా ఉపా ధ్యక్షులు గంగ్రతి హరిబాబు అధ్యక్షత వహించగా ఐఎ ఫ్‌టియూ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి దయాకర్, మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వ రరావు, పూసల సత్యనారాయణ, ప్రజా సంఘాల నాయకులు గద్దల ప్రభాకర్, ఎండి ఖాన్ ఏలియా, బండి వెంకటేశ్వర్లు, రాజు, సుద్దాల వీరయ్య, ఎండి అక్బర్, ఇనుముల కృష్ణ, సాంబయ్య, మంది నారా యణ, మన్నె నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష కరవీర(గులాబిరంగు గన్నేరు) పూలతో భద్రకాళి అమ్మవారికి పుష్పార్చన



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో వసంత నవరాత్రి మహోత్సవాలు ఐదవ రోజుకు చేరుకు న్నాయి. ఐదవ రోజు కార్యక్రమాలో సోమవారం భాగంగా ఉదయం సుప్రభాత సేవ,న నిత్యాహ్నికం జరుపబడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జరుపాల్సిన విశేష జనహనా మార్చనాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి లక్ష కరవీర(గులాబిరంగు గన్నేరు) పూలతో అర్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తు లకు ప్రసాద వితరణ జరిపారు.దేవస్థానంను సంద ర్శించు భక్తుల దాహార్తి తీర్చుటకు వరంగల్ మార్వాడీ మిత్ర మండలి సభ్యులు అర్జున్, ఉత్తమ్, ముఖేష్, రమేష్,న దినేష్, హితేష్, భరత్, వినయ్, కేతారాం, క్రైలేష్, సురేష్‌లు 50 కూల్ వాటర్ క్యాన్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి రామల సునీతకు ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, మయూరి రామేశ్వర్‌రావు, జారతి వెంకటేశ్వర్లు, అనం తుల శ్రీనివాస్, శ్రీధర్‌రావుల సమక్షంలో అందజేశారు. ఈ హుండీ పర్యవేక్షణ ఖమ్మం జిల్లా సహాయ కమిషనర్ ఎం వీరస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, మయూరి రామేశ్వర్ రావు, గాండ్ల స్రవంతి, బింగి సతీష్, జారతి వెంకటే శ్వర్లు, పాలడుగుల ఆంజనేయులు, అనంతుల శ్రీని వాస్, శ్రీముగా శ్రీనివాసరావు, శ్రీధర్‌రావు, ఎక్స్ అఫీ షియో మెంబర్ పార్నంది నర్సింహామూర్తి, శ్రీ లక్ష్మీ వెం కటేశ్వర, లక్ష్మీ శ్రీనివాస సేవా ట్రస్టు సభ్యులు పాల్గొ న్నారు.

## సీతారాముల కళ్యాణానికి ఘన ఏర్పాట్లు



**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ పట్టణం లోని బొడ్రాయి అంజనేయ స్వామి దేవ స్థానంలో ఈ నెల 27న జరగబోయే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేప థ్యంలో దేవస్థాన కమిటీ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్ల అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశా నికి సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, రిటైర్డ్ కరెంట్ ఏఈ చల్లా రఘోత్తం రెడ్డి, ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు సోమ సత్తిరెడ్డి, దేవనబోయిన వీరస్వామి, కక్కెర్ల శ్రీనివాస్, శంకర్, వార్డు సభ్యులు ముద్రబోయిన శ్రీకాంత్, దేవనబోయిన విజేందర్ తదితరులు హాజర య్యారు. కళ్యాణ మహోత్సవాన్ని భక్తులందరికి ఆధ్యా త్మిక ఆనందాన్ని పంచేలా, సాంప్రదాయబద్ధంగా, వైభ వంగా నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమ గ్రంగా చేయాలని కమిటీ సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బుర్గుపల్లి రజిని శాస్త్రి, లైటెట్టి వినయ్, తోకల కుమార్, బాల్నే ప్రశాంత్, బెజ్జంకి శ్రీనివాస్ చారి, తదితర భక్తులు పాల్గొని తమ సహకారం అందించారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని నిర్వాహ కులు భక్తులను కోరారు.

# నెక్కొండ రైల్వే స్టేషన్‌లో కనీస వసతుల లేమి

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ రైల్వే స్టేషన్ పేరు పెద్దదే కానీ, అక్కడి పరిస్థితులు మాత్రం ప్రయాణికుల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. జిల్లాలో రెండవ అతి పెద్ద రైల్వే స్టేషన్‌గా చెప్పుకునే నెక్కొండలో కనీస సౌకర్యాలే లేకపోవడం దారుణమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్టేషన్‌లో కూర్చోవ దానికి సరైన కుర్చీలు లేకపోవడంతో ప్రయాణికులు ట్రైన్ వచ్చేంత వరకు గంటల కొద్దీ నిలబడి వేచి చూడా ల్సిన పరిస్థితి నెలకొంది. రెండవ నెంబర్ ప్లాట్‌ఫారంపై పరిస్థితి మరింత దయనీయంగా ఉండగా, తాగునీటి సౌకర్యం టికెట్ కౌంటర్ లేకపోవడం సమస్యను మరింత తీవ్రమయం చేస్తోంది. అదేవిధంగా, ట్రైన్ కోచ్ పొజిషన్ డిస్ప్లే వ్యవస్థ లేకపోవడంతో ప్రయాణికులు ఎక్కడ ఎక్కాలో తెలియక గందరగోళానికి గురవుతు న్నారు. ప్రభుత్వం, రైల్వే అధికారులపై ప్రశ్నలు రైల్వే శాఖ, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఎవరి బాధ్య తలో ఈ స్టేషన్ ఉందో వారికి తెలియదా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇది ఇలా ఉండగా రాత్రి సమ యంలో హైదరాబాద్ నుండి మణుగూరు వెళ్ళాల్సి కాక తీయ ఫాస్ట్ ప్యాసింజర్ అధికారుల(సిబ్బంది) నిర్ల క్ష్యంతో రెండవ నెంబర్‌లో ఆపడంతో రాత్రి సమ యంలో వృద్ధులు, మహిళలు, పిల్లలు, లగేజ్‌తో వచ్చే వారు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిని కూడా గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రయాణికులు అంటున్నారు.

# రోడ్డును తవ్విన వారిపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ నగరంలోని 40వ డివిజన్ ఉరుసు ప్రాంతంలో కొందరు వ్యక్తులు రోడ్డును తవ్వి వదిలేసారని దీనితో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరిన పట్టించుకోవడం లేదని ఆరో పిస్తూ స్థానిక నాయకులు సోమవారం ఉర్సు బైపాస్ రోడ్డులో నిరసన కార్యక్రమం నిర్వహించి రోడ్డుపై బైఠాయించి చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. దీనితో వాహనాలు కొద్ది సేపు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో బత్తిని అఖిల్, పూజారి విజయకుమార్, ఆవునూరి రామ్మూర్తి, ఆవునూరి ఆనందం, బత్తిని నవీన్, కట్కూరి రాజేష్, ఆవు నూరి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# సామరస్యానికి ప్రతీకగా నిలిచిన గుంటూరుపల్లి

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండల అమీన్‌పేట గ్రామంలోని( గుంటూరుపల్లె) మూడవ వార్డులో ఉన్న సీతారామస్వామి ఆల యంలో ఈ నెల 27న జరగబోయే సీతారామస్వామి కళ్యాణ మహో త్సవం ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా మూడవ వార్డు సభ్యులు షేక్ లాలు(టైలర్ లాల్) స్వయంగా ముందుండి పారి శుధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ శ్రమదానం చేశారు. ఆలయ పరి సరాల్లో పేరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కలను తొలగిస్తూ చేతివనితో శుభ్రత పనులు చేపట్టారు. ముస్లిం మతానికి చెందిన షేక్ లాలు, హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడి కళ్యాణోత్సవం కోసం తన వంతు సేవ చేయడం గ్రామంలో సామరస్యానికి ప్రతీకంగా నిలి చింది. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతుండగా, గ్రామంలో భక్తి వాతావరణం నెల కొంది. షేక్ లాలు శ్రమదానం గ్రామంలో ఐక్యతకు నిదర్శనంగా నిలి చింది.

# మక్కలకు గిట్టుబాటు ధర కోసం ప్రభుత్వ కొనుగోలు కేంద్రం అవసరం

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలంలోని రైతులు ప్రస్తుతం తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ సీజన్‌లో పండించిన మక్కలకు సరైన ధర లభించకపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ప్రయివేట్ వ్యాపారులు మక్కలను తక్కువ ధరకు కొనుగోలు చేస్తుండడంతో, ఒక్క క్వింటాల్‌కు రూ.400 వందల నుండి రూ. 500 వందల వరకు నష్టం వాటిల్లుతోందని రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో నెక్కొండ మార్కెట్ యార్డు లేదా కొనుగోలు కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలని రైతులు గట్టిగా కోరుతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే రైతులకు కనీస మద్దతు ధర లభించి, నష్టాల నుండి రక్షణ కలుగుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ సమస్యపై స్థానిక ఎంఎల్‌ఏ ప్రత్యేక దృష్టి సారించి వెంటనే చర్యలు తీసుకొని కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని రైతులు విజ్ఞప్తి చేస్తు న్నారు. రైతుల కష్టాన్ని గుర్తించి ప్రభుత్వం స్పందిస్తుందనే ఆశతో నెక్కొండ రైతులు ఎదురుచూస్తున్నారు.

# రామప్ప హుండి ఆదాయం 7.92 లక్షలు

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని పాలంపేట గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి (రామప్ప ) హుండీ ఆదాయం 7.92 లక్షలు వచ్చినట్లు ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్ తెలిపారు. సోమ వారం ఆలయ మండపంలో శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయ కార్యనిర్వాహణాధికారి కె. వెంకటయ్య సమక్షంలో విప్పి లెక్కించగా నోట్లు 6,89,041, నాణెములు1,03, 127 మొత్తం 7,92, 168:00 వచ్చాయన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అర్చకులు కె. హరీష్ శర్మ,అర్చక, ఉమశంకర్, పాలంపేట గ్రామ సర్పంచ్ వల్లగొండ రాజు, పంచాయతీ కార్యదర్శి రేవతి, ఆర్, ఐ. రమేష్, జూనియర్ అసిస్టెంట్ అవినాష్, దేవాదాయ శాఖ సిబ్బంది మార్క సంతోష్, దామోదర్, రత్న కుమారి, టూరిస్ట్ పోలీస్ లు అరుణ్, దశరథ్, టూరిజం గైడ్స్, పోలీస్ సిబ్బంది, శ్రీ వల్లి సేవ సమితి సభ్యులు, తది తరులు, పాల్గొన్నారు.

## ఘనంగా షాహిద్ భగత్ సింగ్ వర్ధంతి

**ప్రజాపక్షం/మరిపెడః**భారత స్వాతంత్ర సామర యెదుడు షాహిద్ భగత్ సింగ్ వర్ధంతి సంధర్భంగా సోమవారం మహబుబాబాద్ జిల్లా మరిపెడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్,భగత్ సింగ్ చిత్రపటనికీ పూల మల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లడుతూ,భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారి కి వ్యతిరేకంగా పోరడి తన ప్రాణాలను త్యాగంచేసిన యెదుడని,యువతలో దేశ భక్తి,జాతియత నింపి పోరదేలా చేసిన విప్లవకారుడని అన్నారు.ఆయన దేశ భక్తి,ఆశయలు,త్యాగం నేటితరనికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ప్రస్తుత పరిస్థితులలో సమాజంలో పెరుగుతున్నా అసమనతలు,అన్యాయలపై పోరడటనికి భగత్ సింగ్ ఆలోచనలు ఎంతో ప్రేరణిస్తాయని అన్నారు.సమనత్వం,సామజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయలనీ,సమాజ సేవలో మందు ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో సోహెల్,వెంకన్న,రమేష్,సత్యం,శ్రీను,లచ్చన్న,రియజ్,తదితరులు పాల్గోన్నారు.

## యువత భగత్ సింగ్‌ని స్ఫూర్తిగా తీసుకోవాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నేటి యువత రాబోయే రోజుల్లో భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ అన్నారు. భారత విద్యార్థి ఫడరేషన్ ఎస్‌ఎఫ్‌ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ విగ్రహానికి ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ తో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ, ఈ దేశంలో ఉన్నటువంటి పౌరులు అందరు కూడా భగత్ సింగ్ పూర్తిగా తీసుకోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు. దేశం స్వాతంత్ర కోసం పోరాటం చేసినటువంటి. స్వాతంత్ర సమర యోధుడు భగత్ సింగ్ అని కొనియాడారు. చిన్న వయసు నుంచి దేశభక్తి కలిగిన వాడు అని సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యం గూడూరులో ముందుస్తు అరెస్టులు

**ప్రజాపక్షం/గూడూరు:** రాజకీయాల్లో ఉద్రిక్తతల నడుమ అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో గూడూరులో పోలీసులు ముందుస్తు చర్యలు చేపట్టారు.పోమవారం నిర్వహించనున్న చలో అసెంబ్లీ కార్యక్రమానికి అనుబంధంగా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా పలువురు భారతీయ జనతా పార్టీ స్థానిక నాయకులను పోలీసులు అదుపులోకీ తీసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు చిల్ప్వారి వెంకన్నతో పాటు మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు జిల్లా కార్యవర్గ సభ్యుడు పడాల నాగరాజు నాయకలు దేశ్ సురేష్ వాంకుడోత్ శ్రీనువాస్ కొరే అనిల్ వారితో పాటు నాయకులను గూడూరు పోలీసులు అరెస్టు చేసినట్లునాయకలు తెలిపారు.రాష్ట్రంలో ఎన్నికల హామీలు అమలు విషయంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపి నాయకలు అరోపించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పార్టీ పోరాటాన్ని కొనసాగిస్తుందని ఇటువంటి చర్యలు ఉద్యమాన్ని అడ్డుకోలేవని వారు పేర్కోన్నారు. కార్యక్రమంలో నాయకలు పాల్గోన్నారు.

## రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి దోహద పడే బడ్జెట్



**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్ :** రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఉపయోగపడే బడ్జెట్ ను రూపొందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు.స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంఅసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే బడ్జెట్ అని కొనియాడారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 3లక్షల 24వేల కోట్ల బడ్జెట్ లో సోషల్ సర్వీస్ పైన లక్షా 05వేల ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రెండవ సింహ భాగం అప్పులకు మిత్తిలు కట్టెందుకే ఖర్చు అవుతున్నాయని అన్నారు. అలాగే 6గ్యారెంటీల అమలుకు 50వేల 713కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఉనికి కోసమే బడ్జెట్ పై విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10ఏళ్ళు అధికారంలో ఉండి 8లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు. గడిచిన 12ఏళ్లలో తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వని బీజేపీ కూడా బడ్జెట్ పై విమర్శలు చేయడం విడ్డురంగా ఉందని తెలిపారు. నియోజకవర్గంలోని దేవాదుల అసంపూర్తి పనులను పూర్తి చేసి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని వ్యవసాయ పరంగా అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా నిలబెడుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి



**ప్రజాపక్షం/జనగామ :** రైతులను అప్పుల బారి నుండి బయటకు తీసుకువచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నారని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్‌ఘనపూర్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఓడీసీఎంఎస్, మార్కెట్ కమిటి ద్వారా ఏర్పాటుచేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న మక్కలను, వాటి తేమ శాతాన్ని పరిశీలించి మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మొట్టమొదటి మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎంను కోరిన వెంటనే మక్కల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధరతో మక్కలను కొనుగోలు చేస్తారని, కొనుగోలు చేసిన వారం రోజులలోనే డబ్బులు రైతుల ఖాతాలలో జమ అవుతాయని వెల్లడించారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ చైర్మన్ వినయ్‌కుమార్, మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టును ఖండిస్తున్నాం



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో భారతీయ జనత పార్టీ నాయకుల ముందస్తు అరెస్టును ఖండిస్తున్నాం అని బీజేపీ ములుగు జిల్లా కార్యదర్శి లింగంపెల్లి శ్రీనివాసరావు అన్నారు. బీజేపీ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు సోమవారం 23 న చలో అసెంబ్లీ ముట్టడి పిలుపు మేరకు తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినీతి అరాచక పాలనపై రైతు వ్యతిరేక విధానాలపై రాజ్యంగాన్ని అవమానపరుస్తూ చేస్తున్న పాలనను నిరాసిస్తూ తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు చలో అసెంబ్లీ ముట్టడి పిలుపు కార్యక్రమానికి బయలుదేరిన బీజేపీ నాయకులను ఉదయం 8గంటలకు స్థానిక మంగపేట పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ చేశారు. తెలంగాణ ప్రజలకు 420 గ్యారంటీ లు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 6 గ్యారంటీలు అమలు చేయమంటే అక్రమ అరెస్టుల బీజేపీ అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత భయమో ప్రజలకు చెప్పాలని ఏద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో అరెస్ట్ అయినవారు ములుగు బీజేపీ జిల్లా కార్యదర్శి లింగంపెల్లి శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ చల్లా రాంకీ, బీజేవైఎం జిల్లా కార్యదర్శి కట్టు కోజు ప్రశాంత్, సీనియర్ నాయకులు గూడా యాదగిరి, కర్రీ శ్రీను, బి.గోపాల కృష్ణ లు ఉన్నారు.

## చెరుకూరు, ధర్మవరం డబల్ రోడ్డుకు ఫారెస్ట్ అనుమతి ఆటంకం



**ప్రజాపక్షం/వాజేడు:** చెరుకూరు, ధర్మవరం ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ పనులను మొదలుపెట్టాలని ఎన్ని సార్లు అధికారులకు మొరపెట్టుకున్న కొన్ని సంవత్సరాల నుంచి ఈ డబల్ రోడ్డుకు ఫారెస్ట్ అనుమతి ఆటంకం కలవడంతో ధర్మవరం, అయ్యవారిపేట, చింతూరు గ్రామపంచాయతీ యువకులు సంతకాల సేకరణ చేసి సోమవారం పోస్టల్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి, ములుగు జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు. ధర్మవరం, చెరుకూరు రోడ్డు గుంతలు పడి రాకపోకలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు కుండా ఇసుక క్వారీ లారీలు నడవడంతో సింగిల్ రోడ్డు వల్ల ధర్మారం చెరుకూరు ప్రయాణం ప్రజలకు నరకప్రాయంగా తయారైంది. చెరుకూరు ధర్మారం డబల్ రోడ్డు విస్తరణ కొరకు పలు మార్లు ఎమ్మెల్యే దరఖాసి ఇచ్చిన ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు రోడ్డు విస్తరణ చేయుటకు అనుమతులు ఇవ్వట్లేదు అంటూ రోడ్డు విస్తరణ పనులు చేయలేం అనే సాకుతో సంవత్సరాలు గడిచిపోతున్నాయి. కొన్ని కొన్ని సార్లు అంబులెన్స్ వాహనానికి కూడా దారి ఇవ్వలేని పరిస్థితి ఉన్నది. ఈ సంతకాల సేకరణతోనైనా ధర్మావరం చెరుకూరు రోడ్డు విస్తరణ పనులు మొదలు పెట్టగలరని కోరుతున్నామని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని లేఖలో పొందుపరిచామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ముత్యబోయిన మహేందర్, గౌరవరపు చంద్రశేఖర్,నాగేంద్ర బాబు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు ముగ్గు పోసి ప్రారంభం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సోమవారం ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్, మాజీ సర్పంచ్ కామిడి రాంరెడ్డి,వార్డు సభ్యులు రాకేష్, రహిమ బేగం, మమత, లక్ష్మి, ఇమ్రాన్, సంతోష్, జయలక్ష్మి, రాజశేఖర్, ఎంపీడీవో రవీంద్రనాథ్ హౌసింగ్ ఏఈ సందీప్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాపు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ,లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్‌లో భారీగా చేరికలు

**ప్రజాపక్షం/కాటారం:** మండలకేంద్రంలోని ధర్మ సమాజ్‌పార్టీ మంథని నియోజక వర్గ ఇంచార్జి చిట్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం భారీగా చేరికలు జరిగాయి.ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మేకల సుమన్,భూక్యా సుమన్ నాయక్,అజ్మీరా రాజేష్ నాయక్,కనకం రఘు యువకులను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ,మండల అధ్యక్షుడు కొత్తూరు రవిందర్,కోరాళ్ల శ్యామ్,ఉపాధ్యక్షుడు మంతెన రవిందర్,కోశాధికారి చిర్ర శ్రీకాంత్,గంప మహేష్,చిర్ర రాజెందర్,చిట్యాల ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ పాలక వర్గాన్ని సన్మానించిన విశ్రాంత ఉద్యోగుల సంఘం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ పాలకవర్గాన్ని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్‌తోపాటు వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ తమ అనుభవాలను గుర్తు చేసుకుంటూ తగిన సూచనలు చేసారు.గ్రామాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుంగల శ్రీజ,వార్డు సభ్యులు,విశ్రంత ఉద్యోగులు అడప రాజయ్య,సయ్యద్ అక్బర్,సత్యనారాయణ,మెరుగు వెంకన్న,విక్రం సింగ్,గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌సి కార్పోరేషన్ దరఖాస్తు గడువు పెంచాలి

**ప్రజాపక్షం/టేకుమట్లః** ఎస్సీ కార్పోరేషన్ దరఖాస్తు గడువు పెంచాలని ఎంఆర్‌పిస్ టిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్యామాదిగ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో తహసిల్దార్ విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయాన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి కార్పోరేషన్ ద్వారా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు,త్రిచక్ర వాహనాలు,సోలార్ పంపు సెట్లకోసం దరఖాస్తులు ఆహ్వానించిన ప్రభుత్వం అనేక కొర్రిలు పెడుతుందని,కుల ధృవీకరణ ప్రత్రాలు సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం నాయకులు జీడి సదానందం మాదిగ,బోయిని మధుకర్‌మాదిగ తదితరులు పాల్గోన్నారు.

## గ్రామ సభల్లో బాలల హక్కులపై అవగాహన కల్పించాలి

**ప్రజాపక్షం/ములుగుః** గోవిందరావుపేట మండలంలోని ముత్తపూర్ గ్రామంలో నూతనంగా బాలల హక్కుల పరిరక్షణపై గ్రామసభల్లో ప్రజలందరికీ విస్తృత అవగాహన కల్పించామని ముత్తపురం గ్రామ సర్పంచ్ స్వరూప, కార్యదర్శి లలిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వరూప మాట్లాడుతూ ప్రజాపాలన..ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నిర్వహించే గ్రామసభలో బాలల హక్కులపై అవగాహన కల్పించామని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు గ్రామస్థాయి అధికారులకు ఈ అవగాహన చాలా అవసరమని తెలిపారు. బాలల హక్కుల ఉల్లంఘిసే ఏ విధంగా శిక్షార్హులవుతారో వివరించాలని అన్నారు. అంగన్‌వాడీ, ఆశా, గ్రామ కార్యదర్శి, సర్పంచ్‌లకు బాల్య వివాహాలు, బాలల హక్కుల ఉల్లంఘన, బాలల పరిరక్షణ చట్టాలు వంటిని తెలియచేయాలని అన్నారు. బాధిత చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు, సౌకర్యాలు, గురించి అందరికీ అవగాహన అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంక సంధ్యారాణి, వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి కేంద్రాలకు రూ.1లక్ష విలువైన సామాగ్రి పంపిణీ

**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండలంలోని రేగుల 1, 2 అంగన్‌వాడి కేంద్రాలు ఎస్‌బిఐ పాన్ ఇండియా సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎస్‌బిఐ ఆధ్వర్యంలో పిల్లలకు రూ.1లక్ష విలువైన అవసరమైన అనేక ఉపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్‌ఈడీ టీవీ, రైస్ కుక్కర్, వాటర్ పిల్లర్లు, ఐరన్ రాక్, ఇతర సామాగ్రిని అందించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి గాదె గోపాల్‌రెడ్డి, అరుణ, రాజేశ్వర్‌రెడ్డి, మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మిరెడ్డి, పాలకుర్తి ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ భాస్కర్, నల్లాల సురేఖ, సమ్మయ్య సహకారంతో సామాగ్రిని అందించడం జరిగింది.

# దాతల సహకారంతో శివాలయం అభివృద్ధి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** దాతల సహకారంతో గ్రామంలోని శివాలయం అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు గ్రామ సర్పంచ్ జలగం రేణుక సురేష్ అన్నారు. సోమవారం మండలంలోని దర్దేపల్లి గ్రామంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృతనిశ్చయంతో పనిచేయనున్నట్లు తెలిపారు. శివాలయం అభివృద్ధికి దాతలు సహాయ సహకారాలు అందించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇమ్మడి ప్రకాశ్, వార్డు సభ్యులు ఇంద్రారెడ్డి, మహేందర్, బాబు, సాగరిక, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంప్

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి డా. స్రవంతి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయగా స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణి పాల్గొని హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించడం జరిగింది. హెల్త్ క్యాంప్‌లో జీజీహెచ్ జనగామ నుండి గైనకాలజిస్ట్, పీడియాట్రిక్, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, ఆప్తమాలజీ, డెంటల్‌కు సంబంధించిన ఆరుగురు ప్రముఖ వైద్యులు పాల్గొని 483 మందిని పరీక్షించి వారికి అవసరమైన మందులు అందించడం జరిగింది. వీరిలో 116 మందికి అవసరమైన చికిత్స కోసం పై ఆసుపత్రులకు సిఫారసు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ రామ్ కిషన్, సూపర్‌వైజర్లు సులోచన, సుజన, రజని, వైద్య సిబ్బంది విష్ణువర్ధన్ రెడ్డి, ఆశవర్కర్లు, పాల్గొన్నారు.

# వచన కవిత పోటీల్లో యువ ఉపాధ్యాయుడు

**ప్రజాపక్షం/నర్సింహులపేట:** మండల కేంద్రానికి చెందిన దోమల యాకస్వామి దంతాలపల్లి మండలం దాట్ల హై స్కూల్లో తెలుగు బాషా ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు.ఈ నెల 22న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ప్రపంచ కవిత దినోత్సవం సందర్భంగా అయన రాసిన గొంగళి పురుగు కవిత ఎంపికైంది.కవి సంధ్య సాహిత్య సంస్కృతిక సంస్థ యానం హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ బాషా సంస్కృతిక శాఖ సంయుక్తంగా ఈ వచన కవిత పోటీలు నిర్వహించగా కవి సంధ్య సుధామ సంయుక్త నిర్వాహకులు తాను రాసిన గొంగళి పురుగును ఎంపిక చేశారని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్థులు,తోటి ఉపాధ్యాయులు,స్నేహితులు అయనను అభినందించారు.

# నేడు ఆత్మకూరు పిహెచ్‌సీలో మెగా వైద్యశిబిరం



**ప్రజాపక్షం/ఆత్మకూరు:** ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పిహెచ్‌సీ డాక్టర్ కె. స్పందన మాట్లాడుతూ ఆరుగురు స్పెషలిస్ట్ వైద్య బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. వారిలో దంత వైద్య నిపుణులు, పిల్లల వైద్యులు, కంటి పరీక్షలు, జనరల్ మెడిసిన్ నిపుణులు పాల్గొని వైద్య సేవలు అందించనున్నారు. గత వారం నుండి ఏఎన్‌ఎమ్స్ ఇంటింటా ప్రచారం నిర్వహించినట్లు డాక్టర్ స్పందన తెలిపారు. ఇట్టి ఉచిత మెగా వైద్య శిబిరము విజయవంతం కోసం సిబ్బంది సమావేశం నిర్వహించి అన్ని గ్రామాల సర్పంచులకు ఆహ్వానాలు అందజేయడం జరిగింది. శిబిరానికి హాజరయ్యే ప్రజల కోసం టెంటు, త్రాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు గ్రామ సర్పంచ్, పాలక వర్గం ఈ కార్యక్రమానికి సహకరిస్తున్నారని తెలిపారు. మార్చి 24న వరల్డ్ టీబీ డే సందర్భంగా టీబీ వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించి న్యూట్రిషన్ కిట్స్ అందజేయబడునని వైద్యాధికారి డాక్టర్ స్పందన తెలిపారు.

# అంగన్వాడీల కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం



**ప్రజాపక్షం/హనుమకొండ:** అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్. సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం హనుమకొండ కలెక్టరేట్ ను అంగన్వాడీలు ముట్టడించారు, ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుండి వందలాది మంది అంగన్వాడీలు ర్యాలీగా కలెక్టరేట్ కు చేరుకున్నారు.30 నిమిషాలకు పైగా రెండు గేట్ల ముందు బైఠాయించి నినాదాలు చేసిన అంగన్వాడీలు కలెక్టర్ బయటికి రావాలని నినదీస్తూ గేట్లను దోచుకుంటూ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నం చేశారు.. ఈ సందర్భంగా సుబేదారి సిఐ రంజిత్ కుమార్ అంగన్వాడి నాయకులకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ప్రత్యేక పోలీసు బలగాలతో ముట్టడి చేస్తున్న అంగన్వాడీ యూనియన్ గౌరవాధ్యక్షులు సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ను బలవంతంగా అరెస్ట్ చేసి పోలీసు వ్యాన్ ఎక్కించడంతో అంగన్వాడీలు ఒకసారిగా పోలీసు వ్యాను ను చుట్టుముట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.. రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ గౌరవ అధ్యక్షులు, సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాల కాలం నుండి వేతనాలు పెంచుతామని చెప్పి కాలయాపన చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలను మోసం చేస్తుందని తీవ్రంగా మండిపడ్డారు..బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు కేటాయించి తీర్మానం చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగన్వాడీలకు రెండు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి జీవో ఇచ్చి పది నెలలు కావస్తున్న రిటైర్ అయిన అంగన్వాడీలకు ఇవ్వడం లేదని, ఇప్పటికీ ఎనిమిది మంది అంగన్వాడీలు చనిపోయారని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెట్టు రవి, అంగన్వాడి యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కే రమాదేవి, కలకోట్ల జోష్న నాయకులు కె.జమున పాల్గొన్నారు.

# ప్రజాపాలన అంటూ... ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం



**ప్రజాపక్షం/ కమలాపూర్:** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు అనేకమైన గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, బిజెపి సీనియర్ నాయకులు పబ్బు సతీష్ అన్నారు. బిజెపి పిలుపు మేరకు తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న బిజెపి నాయకులను కమలాపూర్ పోలీసులు అరెస్టు చేసినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో వారు విలేకరులతో మాట్లాడుతూ... అక్రమ అరెస్టులను పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. భేషరతుగా అరెస్టు చేసిన బిజెపి నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, ఉద్యోగులను, నిరుద్యోగులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. వెంటనే ఇచ్చిన హామీలు ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పలపల్లి సర్పంచ్ ర్యాకం శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు తుమ్మ శోభన్ బాబు, అశోక్ రెడ్డి, కరుణాకర్, అశోక్, పిల్లి సతీష్, మార్క అశోక్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క ఉద్యోగి శ్రమ, పట్టుదల, తపనకు ఈ అవార్డు

**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రతిష్ఠాత్మకమైన గవర్నెన్స్ నౌ 12వ పీఎస్ యూ అవార్డ్స్ 2026 ఆపరేషనల్ ఎక్సలెన్స్, ఆటోమేషన్ డిజిటల్ టెక్నాలజీలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఎన్పీడీసీఎల్‌కు వరించిందని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. ఈ అవార్డును ఇటీవల న్యూ ఢిల్లీలో కంపెనీ తరపున అందుకున్న కంపెనీ సెక్రటరీ కె.వెంకటేశం సోమవారం డైరెక్టర్లు , సిఈల సమక్షంలో హన్మకొండ నక్కలగుట్ట విద్యుత్ భవన్ లో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డికి అందచేశారు . ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ . రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ నిరంతర పర్యవేక్షణ వారి మార్గదర్శకత్వంలో అవార్డు ఎన్పీడీసీఎల్ కు రావడం చాల గర్వంగా ఉందని, ఎన్పీడీసీఎల్ లో పనిచేసే ప్రతి ఉద్యోగి శ్రమ , పట్టుదల, తపన వినియోగదారులకు సేవ చేసే సంకల్పం వలన ఈ అవార్డు దక్కిందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు అందించే సేవలలో వినూత్న సాంకేతికత పద్ధతులను అందిపుచ్చుకొని చేపడుతున్న వివిధ కార్యాచరణ సేవలకు గాను ఈ అవార్డు వచ్చిందని వివరించారు. అలాగే ఇప్పాయి పవర్ అవార్డ్స్ 2026 ఇన్నోవేషన్ విభాగంలో ఎన్పీడీసీఎల్ కు పురస్కారం లభించిందని ఈ సందర్భాంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి.మోహన్ రావు, వి. తిరుపతి రెడ్డి, టి.మధుసూదన్ , సి. ప్రభాకర్ , సి.ఈ లు రాజు చౌహాన్ , అశోక్, కె.వెంకటేశం ,జీయంలు శ్రీనివాస్,అనిల్ కుమార్, భాస్కర్ అధికారులు పాల్గొన్నారు.

# గుడిసె వాసుల ఇండ్ల పట్టాలకే చలో హైదరాబాద్

**ప్రజాపక్షం/కమలాపూర్:** భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు తేది 24 మార్చి 2026 న ఇళ్ళ స్థలాలు కోసం ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి ప్రతి భూ పోరాట కేంద్రాల నుండి అధిక సంఖ్యలో హాజరుకావాలని సిపిఐ మండల కార్యదర్శి నకిర్త ఓదెలు అన్నారు. కమలాపూర్ మండల కేంద్రం నుండి దాదాపు 200 మంది ఛలో హైదరాబాద్ కు తరలి వెళ్ళనున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు పేదవారు పేద వారుగానే, ఉన్నవారు ఉన్నవారుగానే ఉంటున్నారని, ఊరికి దూరంగా ప్రభుత్వ భూములలో భూదాన్ భూములలో, చెరువు శికం భూములలో గుడిసెలు వేసుకున్నటువంటి నిరుపేదలైన పేదవారి గుడిసెలను తొలగించి ప్రభుత్వం ఆక్రమించుకోవడం సరికాదని అన్నారు.

పేదవారు వేసుకున్న గుడిసెలకు పట్టాలియ్యాలని డిమాండ్ చేస్తూ చేపట్టే కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పంచాంగ పుస్తకాన్ని ఆవిష్కరించిన ఏసిపి ప్రశాంత్ రెడ్డి

**ప్రజాపక్షం/కమలాపూర్:** హన్మకొండ జిల్లా కాజీపేటలో ఏసిపి ప్రశాంత్ రెడ్డి, కమలాపూర్ సిఐ నవీన్ చేతుల మీదుగా టివి 5, హిందూ ధర్మం టివి సంయుక్తంగా ప్రచురించిన పంచాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసిపి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. పరాభవనామ ఉగాది సంవత్సరాన్ని పురస్కరించుకోని టివి5, హిందూ ధర్మం టివి సంయుక్తంగా పంచాంగాన్ని తీసుకురావడం అభినందనీయమని అన్నారు. ఈ పంచాంగం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. టివి5, హిందూ ధర్మం టివి టీమ్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టివి5 రిపోర్టర్ గట్టు రఘు, రాజ్ న్యూస్ రిపోర్టర్ రాజ్ కుమార్, తెలంగాణ కేసరి రిపోర్టర్ ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ రఘుపతి పాల్గొన్నారు.

# భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ త్యాగాలను మర్చిపోలేం

**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో అమరవీరుల దినోత్సవం సందర్భంగా భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవుల చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఉపాధ్యాయులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ 1928లో ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు లాలా లజపతిరాయ్ మరణానికి కారణమైన బ్రిటిష్ వారిపై పగ తీర్చుకోవడానికి ఫిరోజ్పూర్ లో బ్రిటిష్ పోలీస్ అధికారి జెపి సాండర్స్ ను హత మార్చినందుగాను 1931 మార్చి 23న భగత్ సింగ్, సుఖ్ దేవ్,రాజ్ గురులను బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీసిందని, భారతదేశం తన దాస్య శృంఖలాలను తెంచుకుని స్వేచ్ఛా వాయువులు పీల్చడానికి తమ ప్రాణాలను దార బోసిన అమరవీరులు భగత్ సింగ్,సుఖ్ దేవ్,రాజ్ త్యాగాలను స్మరించుకుందాంఅని అన్నారు. ఈ కార్యక్రమంలో కంచరాజు కుమార్, రామకృష్ణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టు అప్రజాస్వామికం: బిజెపి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను అమలుచేయడకుండా అబద్దాలతో పాలన కొనసాగిస్తుందని వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ఉదయమే బీజేపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్, జిల్లా అధికార ప్రతినిధి సోమిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాజు, నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులు ఎన్ని చేసినా ప్రజల తరుపున ఉద్యమాలు, ప్రజాపోరాటాలు చేపడతామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

**ప్రజాపక్షం/వాజేడు:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నేతృత్వంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వాజేడు బిజెపి నాయకులను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వాజేడు బిజెపి మండల అధ్యక్షుడు పెద్ది జగపతిబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసినంత మాత్రాన ఉద్యమం ఆగదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్స్ సాగి సీతారామరాజు, సుబ్బయ్య ఉన్నారు.

## వార్డు సభ్యులకు శిక్షణ

### ఆర్డీవో జయచంద్ర రెడ్డి



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు అధికారులు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూప్రాన్ ఆర్డీవో జయచందర్ రెడ్డి హాజరై వార్డు సభ్యులకు శిక్షణ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి ఏ విధంగా చేయాలి. అన్న విషయాలపై వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ పాలన గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కృష్ణమూర్తి, ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి, ముప్పిరెడ్డిపల్లి సర్పంచ్ రాజనర్సింహ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం

### సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్

**ప్రజాపక్షం/బెజ్జంకి :** యువత భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతిని నిర్వహించారు.ఈ సంధర్భగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాలులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం విరోచిత పోరాటం చేసి యుక్త వయసులోనే ఉరికంబాన్ని ఎక్కిన ధైర్యశీలి భగత్ సింగ్ అని అన్నారు.నేటి యువత ఆయన స్ఫూర్తిని క్రమశిక్షణ దేశభక్తిని అలవరుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సంగ ఎల్లయ్య,బొమ్మిడి సాయికృష్ణ, బోనగిరి లింగం, ఎమ్మార్పీఎస్ నాయకులు చంద్రం, కనుకయ్య, చింతకింది ఎల్లయ్య, ఆటో యూనియన్ నాయకులు ఐలయ్య, పర్శరాములు, చిరంజీవి, రాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న బిజెపి నాయకులను సోమవారం అల్లాదుర్గం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ తరలించారు. బిజెపి జిల్లా నాయకులు కాల రాములు, మండల యూత్ నాయకులు వడ్ల బాలరాజ్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న సమయంలో బస్టాండ్‌లో పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదని ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే దాకా బిజెపి పోరాటం ఆగదన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను జాప్యం చేయొద్దు

### కలెక్టర్ ప్రతిమా సింగ్

**ప్రజాపక్షం/మెదక్ :** సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో అందచేసిన దరఖాస్తులను అధికారులు జాప్యం చేయొద్దని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి, దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేసినట్లు తెలిపారు. అట్టి దరఖాస్తులను అధికారులు జాప్యం చేయక పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్‌డిఒపిడి శ్రీనివాసరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు భగత్ సింగ్ స్ఫూర్తిదాయకం

### ఎఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్

**ప్రజాపక్షం/బెజ్జంకి :** నేటి యువత భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తితో చైతన్యం కావాలని ఎఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ దుమాల మహేష్‌తో కలిసి భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో యుక్త వయసులోనే బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఉరికంబాన్ని ఎక్కిన ధైర్యవంతులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లని అన్నారు.యువత వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రావణ్, రొడ్డ చరణ్, రాజు, చిలుముల శ్రీనివాస్, బండిపెల్లి సాయివర్ధన్, రమేష్ పాల్గొన్నారు.

# ఈ వారం ప్రజావాణిలో 49 దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య




**ప్రజాపక్షం/సంగారెడ్డి :** ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వేగవంతంగా పరిష్కరించాల్సిందిగా జిల్లా కలక్టర్ పి.ప్రావీణ్య అదికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలోనిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు ,సబ్ కలెక్టర్ ఉమా హారతి, కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ శాఖలకు సంబందించిన 49 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వినతిని ప్రాధాన్యతతో పరిగణించి సంబందిత శాఖ అధికారులు నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీ తనంతో సేవలు అందించడం ప్రభుత్వ ముఖ్యోద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు వినిపించే ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

### కలెక్టర్ ప్రతిమా సింగ్



**ప్రజాపక్షం/మెదక్ :** జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, పర్యవేక్షణ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని ఆమె ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని, సెల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రాల్లోకి అనుమతించకూడదని స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులను పరీక్ష హాలులోకి అనుమతించే ముందు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** అక్రమ అరెస్టులతో ప్రజల సమస్యల కొరకు ప్రశ్నించే గుంపులను ఎప్పటికీ ఆపలేరని బిజెపి మండల అధ్యక్షుడు బక్క వెంకటేష్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ, ప్రజల బ్రతుకులను ఆగం చేస్తూ, భావితరాల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అరాచక పాలనను నిలదీస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు పిలుపుమేరకు సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న మనోహరాబాద్ బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులను అడ్డుకోలేరని ప్రభుత్వం పై మండిపడ్డారు. అరెస్టు అయిన వారిలో బిజెపి మండల అధ్యక్షుడు బక్క వెంకటేష్ గౌడ్ తో పాటు మాజీ మండల అధ్యక్షుడు నరేందర్ చారి, ఉపాధ్యక్షుడు చాకలి మల్లేష్, నాయకులు కొత్తూరు మల్లేష్ ముదిరాజ్, కుంట మహేష్, ఎర్ర కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఎంపి రఘునందన్ రావును కలిసిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ లు స్థానిక బిజెపి నాయకులతో కలిసి సోమవారం హైదరాబాదులోని వారి నివాసంలో ఎంపి రఘునందన్ రావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరిస్తూ పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు బైరీ శంకర్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిగం సత్తయ్య, మనోహరాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, దండుపల్లి గ్రామ వార్డు సభ్యుడు ఉసిరికపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పీర్లపల్లిలో గ్రామపంచాయితీ భవనం ప్రారంభం



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** మండలంలోని పీర్లపల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన గ్రామపంచాయితీ భవనాన్ని సోమవారం గజ్వేల్ మాజీ ఎంఎల్ఏ నర్సారెడ్డి ప్రారంభించారు. అనంతరం దౌలాపూర్‌లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు ఓంప్రకాశ్, కృష్ణ,మహేశ్, పద్మరావు,పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, నాయకులు మునీర్, శ్రీనివాసరావు,మల్లేశం, మహేందర్‌రెడ్డి, భానుప్రకాశ్‌రావు, మల్లికార్జున్‌రెడ్డి, రాము, కరుణాకర్, శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి,అజీస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ భవనానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/కొండాపూర్ :** కొండాపూర్ మండలం మాందాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ నిధుల ద్వారా రూ.20 లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ భవనానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అలవేణి నరసింహారెడ్డి హాజరై మందాపూర్ సర్పంచ్ సంగమేశ్వర్‌తో కలిసి పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ అలవేని నరసింహరెడ్డిలు మాట్లాడుతూ నూతన భవన నిర్మాణం గ్రామానికి అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం లెటర్ ప్యాడ్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కొండాపూర్ :** కొండాపూర్ మండలం గొల్లపల్లి అంబెద్కర్ యువజన సంఘం నూతన లెటర్ ప్యాడ్, క్రికెట్ టోర్న మెంట్ నమూనా పత్రాన్ని గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులతో కలిసి గొల్లపల్లి సర్పంచ్ గడీల శ్రీనివాస్ గౌడ్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజనవ సంఘం సభ్యులు , నాయకులు, సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు యు. జగన్ మోహన్, ఉపాధ్యక్షుడు ఏర్రోళ్ల లక్ష్మ ణ్, సంఘం సభ్యులు రమేష్, సతీష్, వార్డు సభ్యులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరా బాద్ మండలంలోని కోనాయిపల్లి పిటి గ్రామంలో ఉపాధి హామీ నిధులతో నిర్మించ నున్న నూతన అంగన్వాడి కేంద్ర భవనానికి సర్పంచ్ మన్నె కల్యాణ్ ముదిరాజ్ వార్డు సభ్యులతో కలిసి సోమవారం భూమి పూజ ని ర్వహించారు. ఈ సందర్భంగా వారు మా ట్లా డుతూ అంగన్వాడీ భవన నిర్మాణాన్ని వీలై నంత త్వరగా పూర్తి చేసి వాడుకలోకి తెస్తామ న్నారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహ కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పా లకవర్గ సభ్యులు, పంచాయతీ సెక్రటరీ, నా యకులు, గ్రామస్తులు పాల్గొన్నా రు.

## సొసైటీ జనరల్ బాడీ సమావేశం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండలం కేంద్రం లోని సబ్ మార్కెట్ యార్డులో సోమవారం ప్రాథమిక సహకార సంఘం ఇన్చార్జి తుకారాం, సూపరిండెంట్ సాయిలు ఆధ్వర్యంలో సొసైటీ జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావే శంలో సొసైటీకి రైతులు బకాయిలు చెల్లిం చడం లేదని ప్రతిపాదించారు. అలాగే లోన్ తీసుకున్న రైతులకు రుణమాఫీ కావడం లేదని రైతులు అధికారులకు విన్నవించుకున్నారు. ప్రతి సంవత్సరం సొసైటీ నుంచి వస్తున్న ఆదా యాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్ర మంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు కట్టినా బిల్లు లేదు

### ప్రజావాణిలో పేద మహిళ ఆవేదన



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని బిక్యా తండా గ్రామపంచాయతీకి చెందిన ధనావత్ లక్ష్మి అనే పేద మహిళకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి బిల్లు ఇప్పటికీ అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఘటన ప్రజావాణిలో వెలుగులోకి వచ్చింది. గుడిసెలో నివసిస్తూ కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్న లక్ష్మిని అధికారులు నిర్వ హించిన సర్వేలో గుర్తించి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికా రులు స్థలానికి వచ్చి ముగ్గు పోసి కొలతలు తీసి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అనుమతించారు. దీంతో ధనావత్ లక్ష్మి అప్పులు చేసి ఇంటి నిర్మాణాన్ని చేపట్టి స్లాబ్ లెవెల్ వరకు పూర్తి చేసింది. ఇంటి నిర్మాణం పూర్త యిన తర్వాత అధికారులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి ఫోటోలు తీసి వెళ్లినట్లు ఆమె తెలిపింది. ఇంటి నిర్మా ణానికి సంబంధించి రెండు బిల్లులు రావాల్సి ఉండగా ఇప్పటి వరకు ఒక్క బిల్లు కూడా రాకపోవడంతో లక్ష్మి తీవ్ర ఆందోళనకు గురవుతోంది. బిల్లు కోసం పలుమార్లు కార్యా లయాల చుట్టూ తిరిగినా అధికారులు మాత్రం త్వరలో వస్తుంది అంటూ పంపిస్తున్నారని ఆమె ఆరోపించింది. ఈ నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట లక్ష్మి ముందు లక్ష్మి తన గోడును వినిపించింది. అప్పు చేసి ఇల్లు కట్టాను మేడం బిల్లు మాత్రం రావడం లేదు. నాలుగు కిలోమీటర్ల దూరం నుంచి నడుచుకుంటూ కార్యాలయానికి వస్తున్నాను. గుడిసె కూల్చి ఇప్పుడు పక్కింటి వారి ఆవరణలో ఉంటున్నాను. దయచేసి బిల్లు ఇప్పించండి అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంపై ఎంపీడీవో వెంకటలక్ష్మి మాట్లాడుతూ, మరో తండాలో గతంలో ఇందిరమ్మ ఇల్లు లక్ష్మి పేరుపై తీసుకు న్నట్లు రికార్డుల్లో కనిపించడంతో సమస్య ఏర్పడింద న్నారు. అయితే విచారణలో ఈ లక్ష్మి బిల్లు తీసుకోలేదని తేలిందని, పేరు విషయంలో పొరపాటు జరిగిందని చెప్పారు. పూర్తి వివరాలతో పై అధికారులకు లేఖ పంపి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుకు పైలెట్ జిల్లాగా ఎంపిక

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జిల్లాను డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుకు పైలెట్ జిల్లాగా ఎంపిక చేసిన నేపథ్యంలో ఆరోగ్య రంగంలో మరో కీలక ముందడుగు పడింది. సోమవారం నుండి సంగారెడ్డి డివిజన్ పరిధిలోని 15 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, రెండు ఏరియా ఆసుపత్రులు ,మూడు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,ప్రభుత్వ ఆసుపత్రి ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగుల డిజి టల్ హెల్త్ ప్రొఫైల్ ను సంబంధిత సాఫ్ట్ వేర్లో ప్రయాగా త్మకంగ నమోదు చేయడం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇందిరానగర్లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి డిజిటల్ హెల్త్ ప్రోఫైల్ నమోద ప్రక్రియ డేటా ఎంట్రీ , రోగుల వివరాల సేకరణ విదానాన్ని సమగ్రంగా పరిశీలించారు. రోగుల ఆరోగ్య చరిత్రను డిజిటల్ రూపంలో భద్రపరచడం ద్వారా వైద్యసేవలను మరింత సమర్థవంతంగా అందించ వచ్చని ఆమె తెలిపారు. నెట్వర్క్ ,టెక్నికల్ సమస్యలు తలెత్త కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు ప్రగతిని సమీక్షిస్తు సమర్థవం తంగా అమలు చేపట్టాలని సూచించారు. డిజిటల్ హెల్త్ ప్రోఫైల్ అమలు ద్వారా రోగుల ఆరోగ్య చరిత్ర పరీక్షల వివరాలు చికిత్స సమాచారం అన్ని ఒకే వేదికపై అందుబా టులో ఉండి అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి వసంత్రావు,డాక్టర్ శశాంక్, మెడి కల్ ఆఫీసర్లు సంబందిత సిబ్బంది పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలకు నివాళి

### తారా కళాశాలలో షహీద్ దీవస్




**ప్రజాపక్షం/సంగారెడ్డి :** తారా ప్రభుత్వ కళాశాల సంగా రెడ్డి లో ఎస్ ఎస్ ఎస్ విబాగాలు ,జువాలజీ విభాగం ఆధ్వ ర్యంలో సోమవారం అమరవీరుల దినోత్సవం (షహిద్ దివస్ ) ఘనంగా నిర్వహించబడినట్లు కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ప్రవీణ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భగత్సింగ్ రాజ్గురు, సుఖ్దేవ్ వంటి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుల దైర్యసాహసాలను త్యాగాలను, స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం మార్చి 23న దేశవ్యాప్తంగా షహీద్ దివస్ ను నిర్వహిస్తామని తెలి పారు. భారత మాత స్వాతంత్ర్యం కోసం వారు తమ ప్రాణాలను లెక్కచేయకుండా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసినారని అటువంటి మహనీయులు అందరికి ఆదర్శప్రాయులని పేర్కొన్నారు. వారి ఆశయా లను సాకారం చేయడానికి నేటి యువత ఉన్నత లక్ష్యా లతో సామాజిక సేవ దేశ సేవలో చురుకుగా పాల్గొన్నాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల ,డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ కుమార్, డాక్టర్ వాణి, డాక్టర్ సిహెచ్ జోస్నా, అద్యాపకులు మిథున్ కుమార్ రాథోడ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వాఘ్ బక్రి టీ గ్రూప్ నుండి ఆహార పంపిణీ వాహనాలు

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** వాఘ్ బక్రి టీ గ్రూప్కు చెందిన సేవా విబాగం అయిన వాఘ్ బక్రి ఫౌండేషన్ అక్షయ పాత్ర ఫౌండేషన్తో భాగస్వామ్యంగా 8 ప్రత్యేక ఆహార పంపిణీ వాహనాలను ప్రారంభించింది. ఈ చర్య ద్వారా పిల్లల పోషణ ,విద్యకు తమ కట్టుబాటును మరింత బలప రిచింది. హైదరాబాద్లోని హరే కృష్ణ స్వర్ణ దేవాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఈ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. 2025 –26 ఆర్థిక సంవత్స రానికి గాను ఈ 8 వాహనాలను విరాళంగా అందించారు. నూతనంగా ప్రవేశపెట్టిన ఈ వాహనాలు ఉష్ణోగ్రత నియం త్రణ వ్యవస్థలతో అమర్చబడి ,ఆహార నాణ్యత ,పరిశుభ్ర తను కాపాడుతూ దూర ప్రాంతాల్లోని పాఠశాలలకు సమ ర్థవంతంగా భోజనాలను చేరవేయగలవు .వాఘ్ బక్రి పౌండేషన్ ప్రాయోజకత్వంలో అందించిన ఈ 8 వాహ నాల విలువ రూ. 99 లక్షలు. ఈ కార్యక్రమంలో ఆక్షయ పాత్ర ఫౌండేషన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ అధ్యక్షుడు సత్య గౌర చంద్రదాస్ ప్రభుజీ, వాఘ్ బక్రీ టీ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, పరాస్ దేశాయి. ప్రముఖ టెలి విజన్ వ్యక్తిత్వం, వాఘ్ బక్రి బ్రాండ్ అంబాసిడర్ సుమ కనకాల, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గజ్వేల్లో భగత్ సింగ్ వర్ధంతి



**ప్రజాపక్షం / గజ్వేల్ :** స్వాతంత్ర సమరయోదుడు భగత్ సింగ్ 95వ వర్ధంతిని సోమవారం గజ్వేల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ లోని ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ భగత్ సింగ్ అందించిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన అందించిన సేవలు మర్చిపో లేనివని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాబాయి నరసింగారావు, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, నేతలు అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, మామిడి శ్రీధర్, మురళి, కోట బాబు, బొగ్గుల స్వప్న సురేష్, గోలి మమత సంతోష్ గుప్త, భాగ్యలక్ష్మి కనకసేన, కప్ప మమత పోచయ్య, కొలిచెల్మ భవాని, తలకొక్కుల దుర్గాప్రసాద్ , ఉప్పల మెట్టయ్య గుప్త, రహీం, యూసఫోద్దీన్, రియాజ్, అజీజ్, స్వామి, షేర్ అలీ, శివ తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ వీరుడు భగత్సింగ్

### ఎఐటియుసి మండల కార్యదర్శి శంకరప్ప



**ప్రజాపక్షం/సదాశివపేట :** విప్లవ వీరుడు భగత్సింగ్ అని ఏఐటియుసి మండల కార్యదర్శి శంకరప్ప కొనియడారు. భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం పోరాటమే ఊపిరిగా కథం తొక్కిన వీరుడు భగత్ సింగ్ అని అన్నారు. సోమవారం సదాశివపేట నుండి సిపిఐ పార్టీ కార్యాలయంలో భగత్సింగ్ వర్ధంతి సందర్బంగా భగత్సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా శంకరప్ప మాట్లాడుతూ భగత్సింగ్ ప్రాణ త్యాగం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమన్నారు. దేశాన్ని బ్రిటిష్ పాలకుల కబందాస్తల నుండి విముక్తి కల్పించేందుకు ఎంతో మంది యువకులు భగత్సింగ్ ప్రాణ త్యాగం చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముస్తఫా సాదిక అలీ , జ్యోతి మంజుల దేవి, శాంతబాయి తదితరులు పాల్గొన్నారు.

## పశువులో నట్టల నివారణ మందు పంపిణీ



**ప్రజాపక్షం / గజ్వేల్ :** ప శువులు, జీవాలలో రోగ నిరోధక శక్తిని పెంచేందుకే నట్టల నివారణ మందు పంపిణీ చేస్తున్నట్లు గజ్వేల్ పశు వైద్య సహాయ సంచా లకులు డాక్టర్ రమేష్ బాబు పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని రాజిరెడ్డి పల్లిలో మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్ నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ మేలు రకం పశు సంపద ఉత్ప త్తికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుండగా, పశువుల ఆరోగ్యం కాపాడితేనే అన్నదాతలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలి పారు. తమ పరిధిలోని 800 పశువులకు టీకా వేయనున్నట్లు స్పష్టం చేశారు. పాడి రైతుల సంక్షేమం గ్రామాల ఆర్థిక వ్యవస్థ బలో పేతానికి దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగ రావు, కౌన్సిలర్ కాముని మురళి, సిబ్బంది హాజీ, నేతలు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల కన్వీనర్‌గా రాజ్‌కుమార్

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** బీఆర్ఎస్ జఫర్‌గఢ్ మండల కన్వీనర్‌గా మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పెంతల రాజ్‌కుమార్‌ని నియమిస్తూ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజ్‌కుమార్ సోమవారం నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ కమిటీ ఎన్నిక..

**ప్రజాపక్షం/నర్సింహులపేట:** మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ట్రాక్టర్ యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో సోమవారం ట్రాక్టర్ యజయానుల సమావేశంలో నూతన అధ్యక్షునిగా ఎర్ర వెంకట్రామనర్సయ్య, ఉపాధ్యక్షులుగా ఆకుతోట నరేష్, కోశాధికారిగా అలువాల నవీన్, ప్రధాన సలహాదారునిగా లునావత్ నరేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, సభ్యుల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తానని నూతన అధ్యక్షులు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు కొండ్రెడ్డి యాకుబ్ రెడ్డి, భూక్యా సుక్య, మర్రి జంపయ్య, కాస సందీప్, వీరన్న, బొల్లం రమేష్, మంద ఉదయ్, మంద సందీప్, రేఖ యాకయ్య, దూరు యాకయ్య, బందారి నాగరాజు, మంద సాయి, జెట్టి రామ్మూర్తి పాల్గొన్నారు.

## టీచర్ల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

ప్రజాపక్షం/నర్సింహులపేట: 2003 డీఎస్సీ ద్వారా నియమితులైనా టీచర్లకు వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.సోమవారం నర్సింహులపేట మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలని, పిఆర్సి ఫిట్‌మెంట్ ప్రకటించాలని, రిటైర్డ్ టీచర్లకు పెన్షనరీ ప్రయోజనాలు విడుదల చేయాలన్నారు. టీచర్ల పెండింగ్ బిల్లులు, డిఎలు, కేజీబీవీ, మోడల్ స్కూల్, నేడు తలపెట్టిన కలెక్టరేట్ల ముందు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్ వేణుగోపాల్, టీచర్లు శ్రీనివాస్, వెంకన్న, నర్సింహారావు, యాకన్న, మోహన్, బాలాజీ, శేఖర్, రాజు, పద్మావతి పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**ప్రజాపక్షం/నర్సింహులపేట:** అక్రమ అరెస్టులతో తమ ఉద్యమాలను ఆపలేరని బీజేపీ మండల అధ్యక్షులు సురబోయిన సతీష్ అన్నారు. సోమవారం రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రాంచందర్‌రావు పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరి వెళ్తున్న బీజేపీ శ్రేణులను అరెస్టు చేసి స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెసు ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని రానున్నా ఎన్నికల్లో రేవంత్ రెడ్డి సర్కారుకు ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ప్రధాని మోదీ పరిపాలనను ప్రజలు మెచ్చుకుంటున్నారని, దేశంలో, రాష్ట్రంలో బీజేపీకి అదరణ పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సత్యనారయణ రెడ్డి, ఆంజనేయులు,ఉపాధ్యక్షులు మెరుగు యాకయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎరనాగి కుమారస్వామి, భోగి అనిల్ పాల్గొన్నారు.

### రూ.75 లక్షల నిధులతో
# కూరగాయాల మార్కెట్ ఏర్పాటు



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో 75 లక్షల నిధులతో నిర్మించబోవు కూరగాయాల మార్కెట్ స్థలాన్ని మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, ఎంపిడివో గుండె బాబు, సర్పంచ్ పబ్బు సతీష్ పరిశీలించారు. ఎంపిడివో కార్యాలయానికి సమీపంలో ఉండబడిన ప్రభుత్వ భూమిలో కూరగాయాల మార్కెట్ నిర్మించవలసి ఉన్నందున, అనాధికారికంగా నివసిస్తున్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించి ప్రభుత్వ స్థలాన్ని ఖాళీ చేయుటకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అభివృద్ధిని ఆపకుండా, ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకోని నివసిస్తున్న పేదలకు పక్కా గృహాలు అందించి, అటు అభివృద్ధికి బాటలు వేయడం, ఇటు పేదలకు నీడ కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్ అన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ ఆకినపల్లి బిక్షపతి, కిన్నెర కృష్ణమూర్తి, గట్టు శ్రీధర్, నిగ్గుల లింగయ్య, యాకుబ్ పాషా, మిల్కూరు శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడ శ్రీకాంత్, వార్డు మెంబర్లు పుల్ల శ్రీనివాస్, పుల్ల ఐలయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి లబ్ధిదారులను ఆర్థికంగా ఆదుకోండి



**ప్రజాపక్షం/నడికూడ:** గత ప్రభుత్వంలో బలహీన వర్గాలకు గృహ లక్ష్మి పథకం కింద మంజూరైన ఇళ్లను ప్రస్తుత ప్రభుత్వంలో ఇంది రమ్మ ఇండ్ల స్కీమ్ వర్తింపజేసి తమను ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతూ హనుమకొండ జిల్లా నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన గృహలక్ష్మి లబ్ధిదారులు గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గృహలక్ష్మి లబ్ధిదారులు ప్రజావాణిలో కలిసి వేడుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తమకు గృహలక్ష్మి ఇండ్లను మంజూరు చేశారని,ఆ భరోసాతో మేము ఇండ్లు నిర్మించుకున్నామని కానీ ఇప్పటివరకు దానికి సంబంధించిన బిల్లులు మంజూరు కాలేదని దీంతో మేము అందరం ఆర్థికంగా నష్టపోయి మనోవేదన గురవుతున్నామని తెలిపారు. గృహలక్ష్మి లబ్ధిదారులైన తమకు ఇందిరమ్మ ఇండ్ల స్కీం వర్తింపజేసి తమను ఆర్థికంగా ఆదుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను వేడుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లడే రాములు, చింపన్న ఆది రెడ్డి, గంధం శ్రీను, రాగళ్ల మహేష్, బందెల రవీందర్, వాడికారి రాజన్న, దుబాసి శోభన్, తిప్పరపు,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లలో ఆలస్యం వద్దు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** కాళేశ్వరంలో మే 21 నుండి జూన్ 1వ తేదీ వరకు జరగనున్న సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయరాదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి అంత్య పుష్కరాల పనులపై రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, ఇరిగేషన్, పీఆర్, మిషన్ భగీరథ, ఆర్ అండ్ బి, విద్యుత్, వైద్య శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి అంత్య పుష్కరాల నిర్వహణకు సంబంధించిన అన్ని పనులు నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల నిర్వహించిన సమావేశంలో అధికారులే ఎప్పటి వరకు పనులు పూర్తి చేస్తారో డెడ్‌లైన్ ఇచ్చారని, అట్టి డెడ్ లైన్ ప్రకారం జాప్యం లేకుండా కచ్చితంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనులలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా మహాదేవపూర్ వద్ద ఆర్చ్ నిర్మాణ పనులు పురోగతిపై దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులు ఇచ్చిన సమాధానంపై ఏప్రిల్ 30వ తేదీ లోపు పూర్తి చేయాలని, ఏం చేస్తారో నాకు సంబంధం లేదు, ఇచ్చిన టైమ్‌లైన్ ప్రకారం పనులు పూర్తి కావాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం డిఎస్పీ సూర్య నారాయణ, వైద్య, ఇరిగేషన్, దేవాదాయ, విద్యుత్తు, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బి శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో మండలంలో అత్యవసర వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి



**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండలంలో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వేగవంతమైన వైద్య సహాయం అందించడంలో 108 అంబులెన్స్ సేవలు కీలక పాత్ర పోషిస్తున్నామని మహబూబాబాద్ జిల్లా 108 మేనేజర్ బత్తిని మహేష్ గౌడ్ తెలిపారు.సోమవారం ఆయన మండల కేంద్రంలోని ఉన్న 108 అంబులెన్స్ సేవలను ఆకస్మీకంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన అంబులెన్స్ సిబ్బంది పనితీరును సమీక్షిస్తూ గ్రామీణ ఏజెన్సీ ప్రాంతాల్లో సమయానికి సేవలు అందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎండాకాలం దృష్ట్యా రోగులకు తక్షణ ఉపశమనం కలిగించే ఓఆర్ఎస్ ద్రావణాలు గ్లూకోజ్ ప్యాకెట్లు వంటి అవసరమైన సామగ్రి ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని సూచించారు.అంబులెన్స్‌లో ఉన్న అత్యవసర ఔషధాలు వైద్య పరికరాలు నిర్వహణ రికార్డులను పరిశీలించి ఆయన సేవలు నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడడంలో 108 సేవలు కీలకమని ప్రతి కాల్ కు వెంటనే స్పందించడం ద్వారా మరింత విశ్వాసాన్ని పోందాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో 108 సిబ్బంది హనుమంత ప్రశాంత్ లలిత నాగరాజు రామ్‌కుమార్ పాల్గొన్నారు.

## బిజెపి నేతల హౌస్ అరెస్టు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసులు టేకుమట్ల మండలానికి చెందిన బీజేపీ నాయకులను అర్ధరాత్రి సమయంలో హౌజ్ అరెస్టు చేశారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం అక్రమంగా నిర్బంధాలు చేస్తున్నప్పటికి తాము భయపడబోమని స్పష్టం వ్యక్తం చేశారు.ఎన్ని అడ్డంకులు వచ్చినా ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.అరెస్టు అయిన వారిలో మండల ప్రధానకార్యదర్శి బందారి సమ్మయ్య,సుబ్బక్కపల్లి సర్పంచ్ బొడ్డు రాజేందర్,మండల నాయకులు చిలుక ప్రణీత్,దానవేని చిన్న కుమార్,అమ్మిరిశెట్టి రమేష్,అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/మంగపేట:** భారత రాష్ట్ర సమితి ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆదేశాల మేరకు మండలంలోని బోర్ నర్సాపూర్ గ్రామానికి చెందిన కుర్సం చిన్నక్క అనారోగ్యంతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందగా బోర్ నర్సాపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుర్సం చిన్నక్క పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించి నాలుగు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బోర్ నర్సాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ, పార్టీ సీనియర్ నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య, ముగల రమేష్, మన్నెం వెంకటేశ్వర్లు, సుంకోజు, ప్రశాంత్, బిల్లటి భాస్కర్ సాధనపల్లి సమ్మయ్య, జిమడా ప్రశాంత్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి బోర్, నర్సాపూర్ గ్రామ సోషల్ మీడియా ముగల రాము పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల సరళిని పరిశీలించిన కలెక్టర్

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండల కేంద్రంలో జెడ్పీ హై స్కూల్, సెయింట్ మేరీస్, సెయింట్ ఆల్ఫోన్స్‌లో ఏర్పాటుచేసిన పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా విచ్చేసి పరీక్షల సరళిని ఆయన పరిశీలించారు. తనిఖీలలో భాగంగా పదవ తరగతి పరీక్ష కేంద్రాల నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు సరిగ్గా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలోకి మొబైల్ ఫోన్‌తో లోపలికి ఎవరినీ అనుమతించవద్దని స్పష్టం చేశారు. ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఈ పరిశీలనలో ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలో విఫలమైనందున బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో సోమవారం నిజాంపేట మండల బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు చంద్రశేఖర్, తీగల శ్రీనివాస్ గౌడ్, ఆకుల రమేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## నూతన వార్డ్ మెంబర్లకు శిక్షణా తరగతులు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** మండల కేంద్రం లోని వైశ్య భవనంలో నూతనంగా ఎన్నుకోబడిన వాడు మెంబర్లకు శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగింది. నిజాంపేట, నందిగామ. నందగోకుల్, చల్మెడ, నగరం, నస్కల్, రాంపూర్, జెడ్చెరువు, గ్రామాల వార్డ్ మెంబర్లకు ఎంపీడీవో రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశమును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజిరెడ్డి మాట్లాడుతూ, గ్రామాలలో వార్డు మెంబర్ల పాత్ర గురించి వివరించి చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మములో ఎంపీఓ ఇన్చార్జి వెంకట నరసింహారెడ్డి, గ్రామ కార్యదర్శులు హరిపు హసేన్, నర్సిలు, చంద్రహాస్, వివిధ గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా భవనాలు పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/నిజాంపేట్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మహిళల కోసం మహిళా భవనాలను మంజూరు చేయగా మండల కేంద్రం లోని కొందరు కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వలన పనులను పిల్లర్ల కోసం గుంతలను తీసి మధ్యలోనే ఆపేశారనీ మహిళలు తెలిపారు. ప్రతి నెల మహిళా సమైక్య భవనంలో వివోల తో సీఏలతో మీటింగ్ ఏర్పాటు చేసుకోవాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయని మహిళలు పేర్కొన్నారు. గుంతలు తీసి మర్చిపోయారని పనులు మాత్రం చేయడం లేదని మీటింగులు ఎలా ఏర్పాటు చేసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వెంటనే మహిళా భవనాల పనులను వెంటనే ప్రారంభించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** మండల కేంద్రంలోని చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలు దేరిన బీజేపీ నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు. మండల బిజెపి అధ్యక్షులు శ్రావణ్ కుమార్, బీజేవైఎం అద్యక్షుడు బుగుడాల కృష్ణ, మండల నాయకులు అనిల్, శ్రీహరి, సురేష్, బోలాశంకర్, తదితరులు ఉన్నారు.

### రేగోడులో

**ప్రజాపక్షం/రేగోడు:** చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపుని వ్వడంతో రేగోడ్ మండల బిజెపి నాయకులను పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలం బిస్తుందని నిలదీసేందుకు బిజెపి పార్టీ పిలుపునిస్తే అక్రమ అరెస్టు చేశారు అన్ని అన్నారు వారిలో పార్టీ మాజీ అధ్యక్షుడు సతీష్ గౌడ్ సంగమేశ్వర్ ప్రభకర్ వీరన్న నర్సింలు రాధా కిషన్ ఉన్నారు

## సిసి రోడ్డు నిర్మాణంతో ప్రజలకు ఎంతో సౌకర్యం

**ప్రజాపక్షం/కొల్చారం:** సిసి రోడ్ల నిర్మాణంతో ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ప్రజా శ్రేయస్సు కొరకు నిరంతరం పనిచే స్తానని సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ (రాజు) స్పష్టం చేశారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకోసం మూడు లక్షల రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు. అట్టి సిసి రోడ్డు పనులను సోమవారం నాడు గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాన్ని అభివృద్ధి పతంలో ముందు ఉంచుతానని పేర్కొన్నారు. రాంపూర్ గ్రామానికి మూడు లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడంపై సునీత రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం, బిఆర్ఎస్ పార్టీసీనియర్ నాయకులు జంగిటి పోచయ్య, వార్డు సభ్యులు బాలమణి, మంగమ్మ, సాయిలు, రాందాస్, నాగేందర్, నాయకులు గురు ప్రసాద్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక డంపులను సీజ్ చేసిన అధికారి

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ కె గ్రామంలో అక్రమంగా నిలువ ఉన్న ఇసుక డంపును గుర్తించి సోమవారం తాహసిల్దార్ శ్రీనివాస్ సీజ్ చేశామని తెలిపారు. ఏలాంటి పర్మిషన్ లేకుండా ఇసుక తరలిస్తే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్మిషన్ లేకుండా అక్రమంగా డంపింగ్ చేసినటువంటి ఇసుకను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఏడుపాయల క్షేత్రంలో ఎంపి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మెదక్ ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలు ఏడుపాయల క్షేత్రంలో సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఎంపీ జన్మదినం పురస్కరించుకొని అమ్మవారి ఆలయంలో బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రాజగోపురం వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుతూ జన్మదిన వేడుకలు నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు సంతోష్, కార్యదర్శులు నాగభూషణం, లక్ష్మణరావు, నాయకులు బాగేష్, మల్లేశం, రాజు, నాగరాజు, చంద్రయ్య, శ్రావణ్, ఎల్లేష్ పాల్గొన్నారు.

# గిరిజనేతరుల అక్రమ పట్టాలు రద్దు చేయాలి



**ప్రజాపక్షం/ములుగు:** గిరిజనేతరుల అక్రమ పట్టాలు రద్దు చేయాలని గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అన్నారు. సోమవారం వెంకటాపురం ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో జిఎస్‌పి అత్యవసర సమావేశం పూనెం మునేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి పూనేం సాయి దొర పాల్గొని మాట్లాడుతూ 5వ షెడ్యూల్ ప్రాంతమైన వెంకటాపురం మండలం వాడగూడెం జెడ్ సర్వే నెంబర్ 116లో గిరిజనేతరుల అక్రమ పట్టాని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రెవెన్యూ రికార్డు ప్రకారంగా గతంలో ప్రభుత్వ భూమిగా ఉన్నప్పటికి ఆ ప్రభుత్వ భూమి బడా గిరిజనేతరునికి 16 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎలా పట్టా చేశారని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వ భూమి పట్టా చేసుకొని ఆ పట్టాని బ్యాంకు రుణం ద్వారా లక్షలలో రుణం తీసుకొని ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని, 1/70 చట్టానికి విరుద్ధంగా రియలెస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గత నెల నుండి ప్రతి సోమవారం ప్రజావాణిలో గిరిజనేతరుని అక్రమ పట్టాను రద్దు చేయాలని ఫిర్యాదు చేసిన జిల్లా కలెక్టర్ ఆర్‌డిఓ ఆదేశాలు జారీ చేసినప్పటికీ స్థానిక రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. గిరిజనేతుని అక్రమ పట్టాను రద్దు చేయకపోతే ఏప్రిల్ మొదటి వారం నుండి వెంకటాపురం తహసీల్దారు కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బచ్చల దశరథం, కురుసం సందీప్, ఆలెం రవి, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరద నిరు అందని పలు కాలనీలు



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండలంలోని హౌజుబుజుర్గు గ్రామంలో ఉన్న మస్జీద్ ఆబిదా యూసఫ్ కాలనీ వాసులకు గత ఐదు సంవత్సరాలుగా మిషన్ భగీరథ తాగునీరు కలగానే మిగిలిపోయింది. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఇప్పటివరకు ఈ కాలనీకి పైపులైన్ వేయడం లేదు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్లు ఖర్చు పెట్టి ప్రతి గ్రామం, ప్రతి ఇంటికీ శుద్ధమైన మిషన్ భగీరథ నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కానీ ప్రభుత్వ ఆశయానికి పెడచెవిన పెడుతూ ఉన్నారని, ఆర్డబ్ల్యూఎస్ అధికారుల తీరు ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆత్మకూరు మండలంలోని కొన్ని కాలనీల్లో ఇప్పటికీ పైపులైన్ లేకపోవడం ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచింది.

**మంత్రి సీతక్క హెచ్చరికల మధ్య అధికారుల మౌనం :** ఆదివారం మండలంలోనీ తిరుమలగిరి గ్రామంలో జరిగిన జల మహోత్సవ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలోని ప్రతి గ్రామం, ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీళ్లు సకాలంలో అందించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కఠినంగా ఆదేశించారు. హైదరాబాద్ ప్రధాన ఆఫీస్ నుంచి ప్రతిరోజూ సర్పంచులకు ఫోన్‌ల ద్వారా నీటి సరఫరా గురించి అడుగుతున్నామని ఆమె చెప్పడంతో పాటు, మంచినీరు అందించడంలో అధికారులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**అధికారుల తీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి :** స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మిషన్ భగీరథ పనులకు నిధులు కేటాయించినా ఆర్డబ్ల్యూఎస్ అధికారుల పని తీరు నిరుత్సాహపరిచేలా ఉందని ఆదివారం జరిగిన జల్ మహోత్సవ కార్యక్రమంలో అన్నారు. ఇప్పటికైనా అధికారుల తీరు మార్చుకొని పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. హౌజుబుజుర్గు గ్రామంలోని మస్జీద్ కాలనీలో మిషన్ భగీరథ నీళ్ల పైపు లైన్ లేని విషయంలో మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రంజిత్‌ను ఫోన్ చేసి వివరణ కోరేందుకు పోన్ లో సంప్రదించగా ఆయన నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం గమనార్హం. మిషన్ భగీరథ నీరు అందించే విషయంలో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు చొరవ చూపి మండల పరిధిలోని గ్రామాల్లో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థి దశలోనే సేవ భావాన్ని అలవర్చుకోవాలి



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** విద్యార్థి దశ నుండే సామాజిక స్పృహ అలవర్చుకోవాలని కాళేశ్వరం ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ అన్నారు.ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం కాళేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలోఏడు రోజుల ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో మహాదేవపూర్ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి మహాదేవపూర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ అధ్యక్షత వహించగా కాళేశ్వరం గ్రామ ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థి దశనుండే సామాజిక సేవలు అలవర్చుకొని క్రమశిక్షణతో పాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. సామాజిక బాధ్యతలతో మెలిగి పెద్దవాళ్ళను గౌరవించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అపరిశుభ్రత వల్ల కలిగే నష్టాలను వివరించాలని తెలిపారు. కాళేశ్వరం గ్రామ వార్డు సభ్యులు రాకేష్, ఇమ్రాన్, రాజశేఖర్ లు మాట్లాడుతూ, కాళేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిభిరం ఏర్పాటు చేసినందుకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారికి అభినందనలు తెలియజేస్తూ వాలంటీర్లకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిధులను కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రత్యేక వైద్యనిపుణల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న ప్రజాపాలన,ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని అంబట్‌పట్టి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిభిరాన్ని వైద్యురాలు కళ్యాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక స్త్రీల నిపుణురాలు,ఎముకల వైద్యులు,పిల్లల వైద్యులు,జనరల్ ఫిజీషియన్,కంటి వైద్యులు,పంటి వైద్యుల ద్వారా రోగులకు ప్రత్యేక వైద్యం అందించారు.అవసరమైన వారికి రక్త నామూనాలు సేకరించి రిపోర్టులను పరీక్షించి మందులు అందించారు. ఈ ఒదులో భాగంగా 99 మంది రోగులను పరీక్షించి ఆరోగ్య వివరాలు తెలిపి పలు సలహాలు సూచనలు చేసారు. కార్యక్రమంలో వైద్యులు రఘురాం,విజయ్ కుమార్, హెచ్ఈఓ సోనాజి, హెచ్‌వి లక్ష్మి, హెచ్ఏ సత్యనారాయణ, నర్సింగ్ ఆఫీసర్ స్వప్న, ఫార్మాసిస్ట్ లక్ష్మి, డిఈఓ సౌమ్య, ఏఎన్ఎం సుజాత, బ్యాల, పద్మ దేవి, లావణ్య, శ్రీలత, స్వరూపారాణి, ఆదిలక్ష్మి, ఏఎస్హెచ్ఏ శ్రీదేవి, సారక్క, సుజాత, పద్మ, సరస్వతి, నాగలక్ష్మి, శ్రీలత, సిబ్బంది మల్లీశ్వరి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా రాష్ట్రానికి చెందిన జ్యోతి రంజన్ 36 సం॥ జీడిపల్లి గ్రామంలో కూలీ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఆదివారం రాత్రి భోజనం చేసిన అనంతరం మూడు అంతస్తుల భవనం పైకి వెళ్తున్న సమయంలో కాలు జారి కింద పడిపోయాడు. ఈ ఘటనలో తీవ్రంగా రక్త గాయాల పాలయ్యాడు.అర్ధరాత్రి కావడంతో అతనిని ఎవరు గమనించలేదు.సోమవారం ఉదయం రక్త గాయాలతో కిందపడిన జ్యోతి రంజన్ను స్థానికులు గమనించి అతనిని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులు వచ్చి పిటిషన్ అందజేసిన అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి వారికి అప్పగిస్తామని ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.

## వేలవేల బోయిన ప్రజావాణి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో సోమవారం ఎలాంటి దరఖాస్తులు రాలేవని తాసిల్దార్ మల్లయ్య ఇన్చార్జి ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని దీన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సుదర్శన్, ఏవో రాజేష్, హౌసింగ్ ఏఈ రమేష్ ఏపిఎం రుక్మిణి, అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.